

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం వంతడపలలో పంచాయతీ కార్యదర్శిని నిలదీస్తున్న గ్రామస్తులు

## దరఖాస్తులు 300.. అర్హులు 40 మందే!

- తప్పుల తడకగా రేషన్‌కార్డు లబ్ధిదారుల జాబితా
- కార్యదర్శిని నిలదీసిన కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు

నర్సింహులపేట, జనవరి 19 : కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన రేషన్‌కార్డుల జాబితా ప్రజలను గందరగోళంలో పడేసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డునే ప్రామాణికం చేయడంతో కులగణనలో ప్రతిఒక్కరూ కొత్త రేషన్ కార్డు, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు కోసం పేర్లను నమోదు చేయించుకున్నారు. సర్వేలో రాయించుకున్న వారి పేర్లు జాబితాలో రాకపోగా, అనర్హులకు పేర్లు ఉండడంతో గందరగోళ పరిస్థితి నెలకొన్నది. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం వంతడపల గ్రామంలో ఆదివారం గ్రామ కార్యదర్శి రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసాలో వచ్చిన పేర్లను చదివి వినిపించారు. అనర్హుల పేర్లు జాబితాలో ఉండడంతో గ్రామస్తులు ఆందోళనకు దిగారు. కులగణన సమయంలో హైదరాబాద్, ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వాళ్లు కూడా గ్రామానికి వచ్చి తమకు రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు కావాలని సర్వేలో నమోదు చేయించుకున్నారు. గ్రామం నుంచి 300 నుంచి 400 మంది రేషన్ కార్డుల కోసం సర్వేలో నమోదు చేసుకోగా, కేవలం 40 మంది పేర్లు మాత్రమే రావడమేంటని కార్యదర్శిని ప్రశ్నించారు. జాబితాలో అర్హుల పేర్లు లేకుండా, తాత్కాలికంగా నివాసముంటున్న వివిధ రాష్ట్రాలకు చెందిన వారి పేర్లు, అనర్హుల పేర్లు రావడంతో గొడవలు మొదలయ్యాయి. లిస్టులో పేర్లు లేని వారంతా గ్రామపంచాయతీ వద్దకు వెళ్లి తమ పేర్లు ఎలా తొలగించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తమ పేర్లు అర్హుల జాబితాలో చేర్చకపోతే ఆందోళనకు దిగాల్సి వస్తుందంటూ హెచ్చరిస్తున్నారు.

### లిస్టులో నా పేరు లేదు



కులగణన సమయంలో అధికారులు మా ఇంటికి వచ్చారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న. మా ఇంటికి రెండు ప్రజాపాలన స్టిక్కర్లు పెట్టారు. తీరా ఇప్పుడు చూస్తే నాపేరు లిస్టులో లేదు. అధికారుల తప్పిదం వల్ల నాకు రేషన్ కార్డు లేకుండాపోయింది. మరోసారి రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోమంటున్నారు. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలి. తప్పులు చేసిన అధికారులపై చర్య తీసుకోవాలి.

**- కమటం వెంకన్న, వంతడపల, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు**

### ఉద్యోగస్థుల పేర్లున్నాయి



మా గ్రామంలో రేషన్‌కార్డు కోసం 300 మంది అర్హులు దరఖాస్తు చేసుకున్నారు. కానీ, ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో మాత్రం 40 పేర్లు మాత్రమే ఉన్నాయి. ఇందులో కార్డు ఉన్నవారు, ఉద్యోగం ఉన్నవారి పేర్లు ఉన్నాయి. వ్యవసాయం ఉన్న వారి పేర్లు ఆత్మీయ భరోసాలో చేర్చారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు, ఆత్మీయ భరోసా అందించే విధంగా చూడాలి.

**- వెలిశాల యాకయ్య, వంతడపల**

# 'స్థానిక' ఎన్నికలపై గందరగోళం

- బీసీల రిజర్వేషన్లపై సందిగ్ధం
- ఇప్పటికీ కొలిక్కిరాని కులగణన
- అందని డెడికేటెడ్ కమిషన్ నివేదిక
- 50 శాతం కోటా దాటాలంటే పార్లమెంట్‌లో చట్టం చేయాల్సిందే
- అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని నిర్ణయించిన రాష్ట్ర సర్కారు
- వెరసి ఎన్నికలు మరికొంత కాలం ఆలస్యమయ్యే అవకాశం

హైదరాబాద్, జనవరి 19 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణపై గందరగోళం నెలకొన్నది. జనవరి చివరి వారంలో నోటిఫికేషన్ ఇచ్చి ఫిబ్రవరి 15లోగా సర్పంచ్ ఎన్నికల ప్రక్రియను పూర్తిచేస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఆచరణలో మాత్రం అడుగు ముందుకుపడటం లేదు. జనవరి నెల మూడో వారం పూర్తికావస్తున్నా దానిపై స్పష్టత రావడం లేదు. రాష్ట్రంలో వివిధ కులాల జనాభా, వారి ఆర్థిక, సామాజిక పరిస్థితులు తెలుసుకునేందుకు చేపట్టిన కులగణన సర్వేకు మంత్రివర్గ ఆమోదం లభించలేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కేటాయింపు లక్ష్యంగా నియమించిన డెడికెటేడ్ కమిషన్ నివేదిక అందలేదు. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలు ఇప్పట్లో నిర్వహించే పరిస్థితులు కనిపించడం లేదు.

### ఏడాదైనా సందిగ్ధమే..

సర్పంచుల పదవీకాలం ముగిసి దాదాపు ఏడాది కావస్తున్నది. అయినప్పటికీ ఎన్నికల నిర్వహణపై ఏర్పడిన సందిగ్ధం తొలగడం లేదు. క్షేత్రస్థాయి నాయకత్వం నుంచి ఒత్తిడి పెరుగుతున్నా ప్రభుత్వం మాత్రం ఈ దిశగా చర్యలు చేపట్టడం లేదు. ముఖ్యమంత్రి, మంత్రులు త్వరలోనే ఎన్నికలంటూ తరచూ ఊదరగొడుతున్నప్పటికీ వాస్తవ పరిస్థితులు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. 42 శాతం బీసీ కోటా కేటాయింపు, కులగణన సర్వేకు చట్టబద్ధతపై నీలినీడలు కమ్ముకున్నాయి. మరోవైపు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కనిపిస్తున్నదని అధికార పార్టీకి చెందిన ముఖ్య నాయకులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఎన్నికలకు వెళ్తే ఎదురుదెబ్బ తగలడం ఖాయమని లోలోన దిగులు పడుతున్నారు. దీంతో ఈ నెల 26 నుంచి రైతుభరోసా, రైతు కూలీలకు నగదు చెల్లింపు, ఇందిరమ్మ ఇండ్ల పథకం, రేషన్‌కార్డుల పంపిణీని పూర్తి చేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర కాంగ్రెస్ అధినాయకత్వం భావిస్తున్నది. ఈ నేపథ్యంలోనే క్యాడర్ నీరుగారిపోకుండా ఉండేందుకే త్వరలోనే స్థానిక ఎన్నికలంటూ ఊదరగొడుతున్నట్టు తెలుస్తున్నది.





### చట్టపరమైన చిక్కుముడులెన్నో..

రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నా ఎన్నికలకు చట్టపరమైన చిక్కుముడులు ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కేంద్రం అనుమతి లేకుండానే చేపట్టిన కులగణన నివేదికను బహిర్గతం చేయడం ద్వారా న్యాయపరమైన సమస్యలు ఎదురుకానున్నాయి. గతంలో బీహార్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో చేపట్టిన కులగణన కోర్టుల్లో నిలబడలేదు. ఈ పరిస్థితుల్లో మన రాష్ట్రంలో చేపట్టిన కులగణన నివేదికను బహిర్గతం చేస్తే దానిపై ఎవరైనా కోర్టుకు వెళ్తే సర్కారుకు చుక్కెదురయ్యే అవకాశాలు ఉంటాయని న్యాయనిపుణులు చెబుతున్నారు. గతంలో వివిధ రాష్ట్రాల్లో ఎదురైన పరిస్థితులు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను వారు ఉదహరిస్తున్నారు.

### 42 శాతం కోటా తేల్చడం కష్టమే..

బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని కాంగ్రెస్ ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. ఇందుకోసం బీసీ కమిషన్ ఏర్పాటుతో పాటు కులగణన చేపడుతున్నామని చెప్పింది. అయితే బీసీ కమిషన్‌కు రిజర్వేషన్లు ప్రతిపాదించే అధికారం లేదని బీసీ సంఘాలు, న్యాయకోవిదుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రభుత్వం నవంబర్ 4న డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి వివరాలు సేకరించింది. కానీ, ఇప్పటివరకు ప్రభుత్వానికి నివేదిక అందించలేదు. అయితే ఈ కమిషన్ 42 శాతం ఇవ్వాలని ప్రతిపాదించినా ఆచరణ సాధ్యంకాదని న్యాయనిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే స్థానిక ఎన్నికల్లో 50 శాతం కోటా దాటితే కోర్టుల్లో చెల్లుబాటు కాదని పేర్కొంటున్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ట్రిపుల్ టెస్ట్ పాసయ్యే అవకాశం ఎంత మాత్రం లేదంటున్నారు.

### ఆలస్యం అనివార్యం..

ఇప్పటికే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత నెలకొనడం, మరోవైపు చట్టపరమైన చిక్కులు కొలిక్కివచ్చే అవకాశాలు లేకపోడంతో ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రెండు వారాల్లో సర్పంచ్ ఎన్నికల ప్రక్రియను పూర్తిచేస్తామని ఎలక్షన్ కమిషన్ అధికారులు చెబుతున్నా ప్రభుత్వం మాత్రం ఇందుకు సంసిద్ధత తెలపడం లేదు. ఎందుకంటే పథకాల ఫలాలు అందకపోవడం, చట్టపరమైన ఇబ్బందుల నేపథ్యంలో కక్కలేని, మింగలేని పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కొంటున్నది. ఈ వ్యవహారాలన్నీ కొలిక్కి వచ్చిన మీదటే స్థానిక ఎన్నికలు నిర్వహించనున్నట్టు తెలుస్తున్నది. ఇందుకు సుమారు మూడు, నాలుగు నెలలు పట్టే అవకాశం లేకపోలేదు.

### రాజ్యాంగ సవరణ తప్పనిసరి..

ఒకవేళ స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం కోటాకు మించి రిజర్వేషన్లు ఇవ్వాలంటే రాజ్యాంగ సవరణ తప్పనిసరని న్యాయకోవిదులు చెబుతున్నారు. మరి కేంద్రం అందుకు అనుమతిస్తుందా? అనే విషయంలో అనేక అనుమానాలు ఉన్నాయి. ఎందుకంటే ఒక రాష్ట్రానికి అనుమతి ఇస్తే దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఇదే డిమాండ్ వచ్చే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో చట్ట సవరణకు అంగీకరించే పరిస్థితులు ఎంత మాత్రం కనిపించడం లేదు. ఒకవేళ బీసీ రిజర్వేషన్లు లేకుండానే ఎన్నికలకు వెళ్తే ఆయా వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు బీసీ వర్గానికి చెందిన మంత్రులు సైతం ఇందుకు ఒప్పుకొనే అవకాశాలు కపిపించడం లేదు.

## దైవ దర్శనానికి వెళ్తున్న వాహనం బోల్తా

- డీసీఎంలో 80 మంది ప్రయాణం ఒకరి మృతి.. 40 మందికి గాయాలు
- రిమ్స్, ఉట్నూర్ దవాఖానల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు



మాల్కుగూడ మూలమలుపు వద్ద బోల్తాపడ్డ డీసీఎం వాహనం

నార్నూర్/ఇంద్రవెల్లి/ఎదులాపురం, జనవరి 19 : ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం సూర్యగూడకు చెందిన ఆదివాసులు 80 మంది వరకు మహారాష్ట్రలోని జంగుబాయి దర్శనానికి ఆదివారం డీసీఎం వాహనంలో బయలుదేరారు. నార్నూర్ మండలంలోని మాల్కుగూడ మూలమలుపు వద్ద వాహనం అదపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను తొమ్మిది అంబులెన్స్‌లు, ప్రైవేటు వాహనాల్లో నార్నూర్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. 15 మంది పరిస్థితి విషమంగా ఉండడంతో ఉట్నూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అందులోనుంచి కొందరి పరిస్థితి మరింత విషయమంగా ఉండడంతో రిమ్స్‌కు తీసుకెళ్లారు. రిమ్స్‌లో కుమ్ర మల్కు, కుమ్మర రాంబాయి, మేస్రం నాని, కుమ్రం భీంరావు, జంగుబాయిలు చికిత్స పొందుతున్నారు. ఇందులో కుమ్ర మల్కు(61) తలకు తీవ్ర గాయం కావడంతో చికిత్స పొందుతూ మృతి చెందింది.

## చద్మల్‌తండాలో నకిలీ నోట్ల కలకలం



గాంధారి, జనవరి 19: కామారెడ్డి జిల్లా గాంధారి మండలం చద్మల్‌తండాలో నకిలీ 500 నోట్లు కలకలం రేపిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చద్మల్‌తండాలో ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా లక్ష్మమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఆలయ అభివృద్ధికి భక్తులు పెద్ద మొత్తంలో కానుకలు, విరాళాలు సమర్పిస్తారు. ఆ డబ్బులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తండాలో అవసరం ఉన్న వారికి వడ్డీకి ఇస్తారు. కమిటీలోని ఓ బాధ్యుడు ఉత్సవాల అనంతరం వడ్డీకి ఇచ్చి, తిరిగి జాతర సందర్భంగా వాటిని తీసుకుంటాడు. రూ.కోటి వరకు ఆలయ డబ్బులు ఉన్నట్లు సమాచారం. ఈ ఏడాది కూడా జాతర అనంతరం డబ్బులను తండాలో అవసరం ఉన్న పలువురికి వడ్డీకి ఇచ్చారు. కాగా ఇందులో ప్రతి ఐదు వందల నోట్ల కట్టలో నాలుగు నకిలీ నోట్లు ఉన్నట్లు కొందరు గుర్తించారు. ఈ విషయమై బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు సమాచారం. తండాలోని పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు తెలిసింది.

## ఫిర్యాదులపై పట్టింపేది?


- ఖానాపురం హవేలీ పోలీస్‌స్టేషన్‌లో బాధితులకు దక్కని న్యాయం
- రోజుల తరబడి తిరిగినా పట్టించుకోని పోలీసులు
- వసూళ్లకు పాల్పడుతున్న ఎస్సైలు, సిబ్బంది!





రఘునాథపాలెం, జనవరి 19: ఖానాపురం హవేలీ పోలీస్‌స్టేషన్‌లో బాధితులకు న్యాయం జరగడం లేదు.. పైగా పోలీస్ సిబ్బంది వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఖమ్మంఅర్బన్ ఖానాపురానికి చెందిన బాలికను ఓ యువకుడు ప్రేమిస్తున్నానంటూ వెంటపడుతూ వేధిస్తున్నాడు. బాలిక తిరస్కరించడంతో సైకోలా మారిన ఆ యువకుడు ఓ రోజు లైంగికదాడికి యత్నించాడు. అర్ధరాత్రి బాలిక చదువుకుంటున్న హాస్టల్‌లోకి రహస్యంగా ప్రవేశించి హల్‌చల్ చేశాడు. భయాందోళన చెందిన బాలిక విషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లింది. సీరియస్‌గా తీసుకున్న బాలిక తండ్రి వెంటనే ఖానాపురంహవేలీ పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించి తన కుమార్తెను వేధిస్తున్న తీరుపై ఫిర్యాదు చేసి న్యాయం చేయాలని స్టేషన్ బాస్‌ను వేడుకున్నాడు. స్టేషన్ బాస్ ఆ ఫిర్యాదును స్టేషన్‌లోని ఓ ఎస్సైకి అప్పగించి సదరు యువకుడిని పిలిచేందుకు ఆదేశించాడు. ఫిర్యాదులో ఉన్న యువకుడి ఫోన్‌నెంబర్‌కు ఎస్సై ఫోన్ చేయగా సదరు యువకుడు పోలీస్ అధికారిపైనే దురుసుగా మాట్లాడాడు. ఎస్సైని మాట్లాడుతున్నా అని తెలిపినా అయితే ఏంటంటూ లెక్కలేని విధంగా ఎస్సైతో మాట్లాడాడు. సీరియస్‌గా తీసుకోవాల్సిన సదరు పోలీస్ ఎస్సై ఫిర్యాదును నిర్లక్ష్యం చేశాడు. ఆ రోజు నుంచి వారంరోజులపాటు నిత్యం స్టేషన్ చుట్టూ తిరిగినా ఆ బాలిక తండ్రికి మాత్రం న్యాయం జరగలేదు. ఇదిగో.. అదిగో యువకుడిని పిలుస్తాం.. తీసుకొస్తామంటూ బాలిక తండ్రికి నచ్చచెప్పే మాటలు చెప్పారే తప్ప.. నేటికీ బాలిక తండ్రికి న్యాయం జరగలేదు. న్యాయం కోసం స్టేషన్ చుట్టూ తిరిగి విసిగి వేసారిన ఆ బాలిక తండ్రి ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఏడుస్తున్నాడు. ఇది ఖమ్మంఅర్బన్ పరిధిలో బాలిక తండ్రికి మాత్రమే ఎదురైన సంఘటన కాదు.. న్యాయం కోసం ఖానాపురం హవేలీ పోలీస్‌స్టేషన్ మెట్లెక్కిన అనేక మంది బాధితుల ఫిర్యాదుల పరిస్థితి ఇదే. నిత్యం బాధితులు తమకు ఎదురైన సమస్యలపై పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయిస్తే.. ఫిర్యాదులను తేలికగా తీసుకొని రేపు, మాపు అంటూ రోజులు వెళ్లదీస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పైగా న్యాయం కోసం స్టేషన్ మెట్లెక్కిన బాధితుల నుంచి ఖాకీలు చాటుమాటున కాసుల వసూళ్లకు పాల్పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు సెటిల్‌మెంట్లకు అడ్డాగా పేరొందిన ఖానాపురం హవేలీ పోలీస్‌స్టేషన్.. ఇప్పుడు మళ్లీ అదే బాటలో నడుస్తున్నట్లు తెలుస్తోంది. న్యాయం కోసం స్టేషన్‌ను ఆశ్రయించాలంటే అధికార పార్టీకి చెందిన ఎవరైనా నాయకుడిని అన్నా.. జర రావా..! అంటూ వెంట తీసుకెళ్తేనే న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని స్టేషన్ పోలీస్ బాస్ వ్యవహార శైలి కనిపిస్తోంది. స్టేషన్ బాస్ నుంచి కిందిస్థాయి అధికారులు, సిబ్బంది.. స్టేషన్‌కు వచ్చిన అధికార పార్టీ నాయకులకు రాచమర్యాదలు చేసి పనులు చక్కబెడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఫలితంగా స్టేషన్ పాలన గాడి తప్పుతోంది. స్టేషన్ పేరు వింటేనే ఇక్కడ న్యాయం జరగదనే నిరుత్సాహానికి గురౌతున్నారు. ఖానాపురం హవేలీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుల పట్టింపులేనితనంపై జిల్లా పోలీస్ బాస్ దృష్టి సారించాలని బాధితులు వేడుకుంటున్నారు.


### బాలిక తండ్రిని పిలిచి న్యాయం చేస్తాం..



బాలిక ఇచ్చిన ఫిర్యాదుపై తల్లిదండ్రులను పిలిపించి మాట్లాడి తగిన న్యాయం చేస్తాం. యువకుడిపై కేసు నమోదు చేస్తాం. మైనర్లను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. స్టేషన్ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం.

**– ఆర్.భానుప్రకాశ్, సీఐ, ఖానాపురం హవేలీ పోలీస్‌స్టేషన్**


## నేషనల్ మెంటారింగ్ సభ్యుడిగా పెసర ప్రభాకర్‌రెడ్డి ఎంపిక



నేషనల్ మెంటారింగ్ సభ్యుడు పెసర ప్రభాకర్‌రెడ్డి

తిరుమలాయపాలెం, జనవరి 19: నూతన విద్యావిధానం 2020 అమలులో భాగంగా జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్సీటీఈ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేషనల్ మిషన్ ఆన్ మెంటారింగ్ సభ్యుడిగా ఖమ్మం జిల్లాకు చెందిన ఉపాధ్యాయుడు పెసర ప్రభాకర్‌రెడ్డి ఎంపికయ్యారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ ఈవార్డు గ్రహిత ప్రభాకర్‌రెడ్డి తిరుమలాయపాలెం జడ్పీహెచ్‌ఎస్‌లో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఆయన్ని కేంద్ర ప్రభుత్వం ఎన్సీటీఈ సభ్యుడిగా ఎంపిక చేసింది. ఈ మేరకు ఎన్సీటీఈ కన్వీనర్ దినేష్ చతుర్వేది నుంచి మెయిల్ అందుకున్నారు.

## 'సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పనిచేయాలి'



నియామక పత్రాలను అందజేస్తున్న రవిశంకర్ గౌడ్

ఖమ్మం వ్యవసాయం, జనవరి 19: సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పని చేయాలని గౌడ సంఘం రాష్ట్ర కోశాధికారి వంగా రవిశంకర్ గౌడ్ అన్నారు. సంఘం జిల్లా, మండలాల నూతన బాధ్యుల ప్రమాణస్వీకారం, నియామక పత్రాల అందజేత కార్యక్రమాలు ఖమ్మంలోని లయన్స్ భవన్‌లో ఆదివారం జరిగాయి. సంఘం నేతలు రవిశంకర్, చింతలపాటి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా మాట్లాడారు. అనంతరం సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా మరోసారి కత్తి నెహ్రూ, ప్రధాన కార్యదర్శిగా మార్కం లింగయ్య, గౌరవ అధ్యక్షుడిగా చిత్తనూరి నర్సయ్య, గౌరవ సలహాదారుడిగా డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, కోశాధికారిగా అంబాల వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. మరో 30 మందితో నూతన కమిటీని ఏర్పాటు చేశారు.

## రక్త సంబంధీకుల ఆత్మీయ సమ్మేళనం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కమిటీ సభ్యులు

ఖమ్మం రూరల్, జనవరి 19: మండలంలోని చింతపల్లి గ్రామంలో ఆదివారం రక్త సంబంధీకుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. పగిళ్ల పెద్ద వీరయ్య, అప్పమ్మ సంతానమైన పగిళ్ల వెంకటేశం, పెద్దలక్ష్మి, వేల్పుల శాంతమ్మ, పరదేశ్, పగిళ్ల రంగయ్య, వెంకమ్మ, పగిళ్ల ఎల్లమ్మ, వీరయ్య, బోనగిరి ముత్తయ్య, చంద్రమ్మ. పగిళ్ల రామచంద్రయ్య, లక్ష్మి, నేరేళ్ల కాశయ్య, రాంబాయమ్మ కుటుంబాలు రోజంతా సంతోషంగా సరదాగా, ఉల్లాసంగా గడిపారు. ఒక సంతానం నుంచి ఆరు తరాల వరకు ఉన్న 260 మంది కుటుంబ సభ్యులు ఒకేచోట చేరి కనుల పండువగ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఆటా–పాటా, సాంస్కృతిక కార్యక్రమాలు, మ్యూజిక్ అందరినీ ఆకర్షించాయి. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఇదే విధంగా కార్యక్రమాన్ని జరుపుకుందామని, ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో పాలు పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. రాత్రి పది గంటల వరకు కార్యక్రమాలు కొనసాగాయి.

### పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వేంసూరు, జనవరి 19: వేంసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001–02 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు నాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల సంఖ్య పెంచాలి

**డీఎంహెచ్‌వో కళావతిబాయి**

మధిర రూరల్, జనవరి 19: ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల సంఖ్య పెంచాలని డీఎంహెచ్‌వో కళావతిబాయి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని దెందుకూరు పీహెచ్‌సీని ఆకస్మికంగా సందర్శించి సిబ్బంది పనితీరు, ఓపీ రికార్డ్స్‌ను పరిశీలించారు. అనంతరం పీహెచ్‌సీలో ఉన్న సదుపాయాలను పరిశీలించి డెలివరీ రూమ్‌లో ఉండాల్సిన పరికరాలు, పీహెచ్‌సీ శానిటేషన్‌పరిస్థితి, ఫీల్డ్ సిబ్బంది పనితీరు, టార్గెట్ అచీవ్‌మెంట్లు నూరుశాతం పూర్తి చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్, డాక్టర్ దివ్యశృతి, ఇతర ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


WATCH & ENJOY RELOADED VERSION IN THEATRES

మల్టిప్లెక్స్ టికెట్ ధర : ~~295~~/- 150/-, ~~350~~/- 200/-

సింగిల్ స్క్రీన్స్ టికెట్ ధర : 112/-, 90/-, 55/-,




సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.00,2.00,6.00,10.00

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI THEATRES విమల్ 70 - బాలానగర్ 8.00AM 64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditioned

MYTHRI THEATRES రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 10.45,2.45

| | | | |
|---|---|---|---|
| PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ఐకాన్ - హైటెక్ సిటీ | మిరజ్ సినిమాస్ - చందానగర్ | AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి |
| PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | Cinépolis లూలూ మాల్ - కూకట్‌పల్లి | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ |
| PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | Cinépolis CCPL - మల్కాజ్‌గిరి | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ |
| PVR గలేరియా - పంజాగుట్ట | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ |
| PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి | MOVIETIME యస్ఎల్‌టి - గచ్చిబౌలి |
| PVR పివిఆర్ - మూసారంబాగ్ | మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | AMR ఎఎంఆర్ - మౌలాలి | TIVOLI టివోలి - సికింద్రాబాద్ |
| | | | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల |

| | |
|---|---|
| పివిఆర్‌యస్2 - వరంగల్ | పివిఆర్ వేణు - నిజామాబాద్ |
| MYTHRI శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | వెంకటేశ్వర - మంచిర్యాల |
| MYTHRI కెపియస్ (ఆదిత్య) - ఖమ్మం 11.00AM | వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్ |
| సియస్ గెలాక్సీ ఎ/సి - ఖమ్మం | కమల 70 ఎ/సి - భైంసా |
| శ్రీసాయిరాం ఎ/సి - ఖమ్మం | శాంతి 70 ఎ/సి - మరిపెడ |
| MYTHRI వెంకటేశ్వర - కరీంనగర్ 11.00AM | రంగ ఎ/సి - కోదాడ |
| నటరాజ్ ఎ/సి - నిజామాబాద్ | దర్శన్ 70 ఎ/సి - కామారెడ్డి |

హిందీ వెర్షన్

| | |
|---|---|
| Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ |
| Cinépolis సుధ - శాలిబండ | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ |
| INOX సత్వనెక్లిస్ మాల్స్ ఎ/సి - కవాడిగూడ | |

MYTHRI MOVIE DISTRIBUTORS LLP